# మొక్కుబడి

"కల్లేనం ఆగిపోనాదండి!"

"అర్ధంతరంగా ఆపుసేసీసినారండి"

"నాను సెప్పిందేటి? మీరు సేస్తన్నదేటి? ఈ పెల్లి జరిపీడానికీల్లేదని అడ్డెట్టీసినారండి సీనివాసుబావు'

"రామిరెడ్డి గోరి బొట్టెడండి. అంజిరెడ్డిగోరి మనవాడండి".

"పట్నంల కాన్మెంటు సదూతున్నారండి".

ఆరికి కరసెరనాలాడ నేదండి. మరి పల్లకుండి పోనారండి".

'పెల్లి సూడొచ్చిన జనాలు వొసిలి పోనారండి".

"రాంవొరంల అంజిరెడ్డి గోరు పెద్దమోతుబరండి. వూర్లసగం బూవి ఆరిదేనండి. ఆరినోగిలిదరమసాయిడీ అండీ".

"ఆరివూసొగ్గండి. వూర్లంతా నాయుడోల్లేనండి. అందరికీ బూవొసతి పాడి పసరాలున్నోరేనండి.

"వూర్ల పెతినాయురోలొంటిన పదికాసులు బంగారు సొమ్ములండి. మరియెండి సొమ్ములు కొదవేనేదండి-అందెలు, కడేలు, సందెలు మురుకులు, పోచీలు, దండకడేలు.

"సెప్పాలంటే బూ వొసతి నేనోరు మెరగ్గూడేపోల్లండి.

"పొట్టకూటికోసం పారొచ్చీసినోరండి. అందరికీ గూడు ఏపించేరు అంజిరెడ్డి గోరండి. ఆల్లకి వూర్ల సేతినిండా పనిదొరకతదండి. కూటిక్కొదవనేదండి.

"రాంవొరం ఆరొందల గడపండి. ఆరీదులగేమవండి'. గుడులీదికి దాపలేవు మూడీదులు,

ఎలపలేపు రెండీదులు, మెరగ్గూడేం ఒగ్గీసండి.

"గుడు లీది యీ సివర సింత సెట్టు మొగుదల రాంమందిరవండి. అటుసివొర్న అనుమంతోరి గుడండి. యేపసెట్టు కింద అసిరమ్మగటాల దింపుడు సీడీల కాడండి.

"అనుమంతోరి యిగ్గరం నాలుగు బారల నిలువండి. బార మందవండి.

"అనునముంతోర్ల మాసెడ్డ మగత్తెం వుందండి. మొక్కులీ్దిరిసేదేవుడండి. దూరాబారం జనాలు మొక్కుబడిసేస్తారండి.

"పూర్ల సిన్నా పెద్దా పెందిలి పలకర్రసేసి అనుమంతోరికి దన్డవెట్టందీ గంగ ముట్టరండి.

"అనుమంతోరికి దినావు కుంచెడు పులిగోరన్నంనయివేద్దం ఎడతారండి పంతులుగోరు.

"మరి రాములోరి గుల్లో బాలబోగం సేస్తారండి ఆసారి గోరు రాములోరికి ఏటికి ముమ్మారు కల్లేనంసేస్తారండి-కొత్తావసకి, సంకురేతిరికి. పెద్దేకాసినాడండి.

"యీటి కరసులు అంజిరెడ్డిగోరివండి. ఆరు గుల్లకి దరమకరతండి.

"అంజిరెడ్డి గోరి ఆరో పేనం మనవాడు సీనివోసుబావు.

"సీనివోసుబావు నాను కాన్మెంటు సదువుసదువుతానన్నాడండి.

"అంజిరెడ్డి గోరు ఆమట్న సీనివోసుల్ని పట్నం తోలుకుపోయి కాన్మెంటుల ఎట్టేసినారండి. ఆరి ఆలనాపాలనా సూడ్డానికి పట్నంల ఏరే కాపరవండి.

"సీనివోసులు సురుకండి.

"సదువుల్ల పట్టండి. పోటీల్ల యెండి కప్పు బగుమానం వుచ్చుకున్నారండి. ఆ సంబరంల దేవుడి కల్లేనం సేపిత్తానని మొక్కుకున్నారండి.

"అంజిరెడ్డి గోరికి మొక్కుబడి యిసయం సాయంగా సెప్పేరండి.

"మనవాడి సేత కల్లేనం గనంగా సేపిత్తానని ఎరేన్మెంట్లు సాయంగా సేసేరండి. పందిల్లు ఏపించి, తోరనాలు కట్టింపించేరండి.

"కల్లేనం సూడ్డానికి పట్నంల కాన్మెంటు టూడెన్ట్లు, మేట్టరమల్ని సీనివోసు బస్సులతోలుకొచ్చినాడండి రాంవొరం.

"ఆరందరికీ కాపీ పలారాలు ఎట్టి గుల్లోకి తోలుకొచ్చేరండి అంజిరెడ్డిగోరు.

"కల్లేనానికి యిగ్గరాలు, సరుకులు మన్డపంల ఎట్టి ఆటికి సెరికో యేపు కూకున్నారండి ఆసారిగోరు. అనుమంతుల గుడి పంతులుగోరు.

"మన్డపంల కాన్మెంటు టూడెన్ట్లు, మేట్టరమ్మలు ముందొరసల కూకున్నారండి. ఆ

రెనక పూర్ల నాయురోల్లు, పొన్నూరు ఆడోల్లు పల్లెలంల పసుపు, కుంకం, పల్లు, పూలు ఎట్టుకున్కాకున్నారండి. యిటేపు సన్నాయి మేలపోల్లు ఆరెనక పూర్ల మొగాల్లందరూ కూకున్నారండి. మెరుగ్గాడేపోల్లు మండపందిగూన దడికట్టునాగనిల్సుండిపోనారండి.

"అంజిరెడ్డిగోరు మనవాడు సీనివోసుని పీటమీద కూకోబెట్టేరండి.

"సీనివోసులు యిగ్గరాల కేసి సూసి సివోలున నెగిసిపోనారండి.

"యిదేటి రాములోరు, సీతమ్మోరు యిగ్గరాలు ఎట్టేరు-రాములోరి కల్లేనంగాదు.

"తాతా నాను అనుమంతోరి కల్లేనం సేస్తానని మొక్కుబడి యిసయం నీకు సెప్పేనుగదా? మరిదేటి?" సీనివోసులు బావు అంజిరెడ్డి గోరిని నిల్దీసినాడండి.

"తప్పుబావూ, అనుమంతోరు 'బెమ్మసారి" ఆరికి కల్లేనం సెయ్యరు. రాములోరికే సెయ్యాల!" ఆసారి గోరు సీనివోసు బావుకు బోదసేసినారండి.

"ఇసిత్తరాలు సెప్పకండి! బెమ్మసారికి పెల్లి సెయ్యకపెల్లయినోల్లకే సేస్తారా? పెల్లి! యిల్లేదు. నాకు అనునమంతోరి కల్లేనవే గావాల. నామొక్కుకు సెల్లుకట్టాల! అనీసి నారండి సీనివోసు బావు.

"అవును. అనుమంతోరి కల్లేనం సెయ్యాల! మా వందరం అనుమంతోరి కల్లేనం సూడొచ్చినాం టూడెన్ట్ కుర్రోల్లు సపోరుటు సేసినారండి.

"అంజిరెడ్డి గోరు పల్లకుండిపోనారండి కల్లేనం ఆగిపోనాదండి"

"మొక్కుబడి సెల్లుగానేదండి.

(ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, 8-5-1996) ✪